www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
28-02-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 70
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 12

## హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

- కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వైపల్యాలే...
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం.. మాజీ మంత్రి హరీష్ రావు



7

## ప్రమాదకర మ్యాన్ హోల్ తొలగింపు

- నూతన మ్యాన్‌హోల్ ఏర్పాటు
- స్పందించిన మున్సిపల్ అధికారులు

7












# కబ్జాకోరల్లో హెచ్ఎండీఏ భూమి!?

### తెల్లాపూర్‌లో అక్రమార్కుల బరితెగింపు

- ఫిర్యాదులు చేసినా బుట్టదాఖలే...
- తహసీల్దార్ లేఖ రాసినా చర్యలు శూన్యం
- అధికారుల స్తబ్దతపై తీవ్ర విమర్శలు

3





కంచే చేను మేసిన చందంగా అధికారుల నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంది...ఏకంగా హెచ్ఎండీఏ భూమికి ప్రకటించి హద్దులు ఏర్పాటు చేసినా అక్రమార్కులు హద్దులను చెరిపేసి బహుళ అంతస్తులను కట్టడం, ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు, ఏకంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా దరఖాస్తులను బుట్టదాఖలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి...అక్రమార్కులకు అండగా అధికారులు ఉండడం వల్లనే ఈ దురాగతం కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ పరిధిలో హెచ్ఎండీఏ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. సర్కారు భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు చేస్తున్న పని చూస్తే నోరువెళ్ళబెట్టాల్సిందే.

రామచంద్రాపురం, సిరి న్యూస్




# బోసిపోతున్న జిల్లా పంచాయతీ కార్యాలయం!

2

- ఇంచార్జి వ్యవస్థతో అతలాకుతలం
- జిల్లా కార్యాలయంలో కనిపించని అధికారులు
- అస్తవ్యస్థంగా మారిన పంచాయతీలు
- కార్యదర్శుల గోడు వినేదెవరు ?
- రెగ్యులర్ కాలేక జూనియర్ కార్యదర్శుల ఎదురుచూపులు
- మృతి చెందితే రోడ్డున పడుతున్న కుటుంబాలు
- తాజాగా సిర్గాపూర్ మండలంలో ఘటన
- ప్రమోషన్లు రాక కార్యదర్శుల కాలయాపన
- పట్టింపులేని పాలనా యంత్రాంగం

### నెలల తరబడిగా రెగ్యులర్ డీపీవో కరువు

సంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యాలయం ఖాళీ అయింది...జిల్లా పంచాయతీ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో గ్రామ పంచాయతీ వ్యవస్థ జిల్లాలో అస్తవ్యస్థంగా మారింది. నెలలు గడుస్తున్నా రెగ్యులర్ డీపీవో లేకపోవడంతో జిల్లా కార్యాలయంలో సిబ్బంది సైతం విధులకు హాజరుకావడం లేదు. దీంతో పంచాయతీ కార్యదర్శుల బాధలు వర్ణణాతీంగా మారాయి. అయినప్పటికీ జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వందలాది మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. డీపీవో లేకపోవడంతో పంచాయతీలలో పన్నులు, పారిశుద్ధ్యం ఇతరత్రా పనులు మూలనపడ్డాయి. ఇంచార్జిగా జడ్పీ సీఈవోకు బాధ్యలు అప్పగించడం వల్ల పని ఒత్తిడి తీవ్రమవడంతో పంచాయతీల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నెలల తరబడి జిల్లా పంచాయతీ కార్యాలయం నిస్తేజంగా మారినా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వారి పనితీరుకు అద్దంపడుతుంది..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# రూ.228.40 కోట్లు ఎగ్గొట్టిన మిల్లర్లు!

4

### సిఎంఆర్ డబ్బులను ఇతర వ్యాపారాల్లోకి మల్లింపు ?

- ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులిచ్చినా స్పందన కరువు
- ఏండ్లు గడుస్తున్నా సొత్తు రికవరీలో అధికారుల నిర్లక్ష్యం
- మెదక్ జిల్లాలో 14 డిఫాల్ట్ రైస్ మిల్లులు
- బియ్యం దొంగలపై కొత్త కలెక్టర్ స్పందిస్తారా ?

మెదక్ జిల్లాలో కొందరు రైస్ మిల్లుల అక్రమాలు అడ్డు అదుపు లేకుండా పోయాయి. అధికారుల అండ, పర్యవేక్షణ లోపంతో సర్కారుకు కుచ్చుటోపీ పెట్టి రూ.కోట్లు వెనకేసుకున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)కోసం ప్రభుత్వం ఇచ్చిన దాన్యాన్ని బియ్యంగా మార్చి ఇతర రాష్ట్రాల్లో అమ్మేశారు.వచ్చిన డబ్బులను రియల్ ఎస్టేట్ తో పాటు ఇతర వ్యాపారాల్లోకి మళ్ళించిన రైస్ మిల్లర్లు రూ వందల కోట్లు సంపాదించినట్లు తెలుస్తోంది. మిలర్లకు రికవరీ యాక్ట్ నోటీసులు పంపగా ముగ్గురు రైస్ మిల్లర్లు కొన్ని డబ్బులు మాత్రమే చెల్లించి చేతులెత్తేశారు. మిగితా వాళ్ళు ఏండ్లు గడుస్తున్న చెల్లించకుండా మొండికేస్తున్నారు. అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ చోరువ తీసుకుంటే సిఎంఆర్ డబ్బులు వసూలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లా ఏర్పడినప్పటి నుంచి సివిల్ సప్లై శాఖ లో పని చేసిన అధికారులు రూ కోట్ల లో డబ్బులు సంపాదించుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.

(సురేందర్ రెడ్డి)
మెదక్ ప్రతినిధి,(సిరి న్యూస్)




# బోసిపోతున్న జిల్లా పంచాయతీ కార్యాలయం!

## నెలల తరబడిగా రెగ్యులర్ డీపీవో కరువు

- ఇంచార్జి వ్యవస్థతో అతలాకుతలం
- జిల్లా కార్యాలయంలో కనిపించని అధికారులు
- అస్తవ్యస్థంగా మారిన పంచాయతీలు
- కార్యదర్శుల గోడు వినేదెవరు ?
- రెగ్యులర్ కాలేక జూనియర్ కార్యదర్శుల ఎదురుచూపులు
- మృతి చెందితే రోడ్డున పడుతున్న కుటుంబాలు
- తాజాగా సిర్గాపూర్ మండలంలో ఘటన
- ప్రమోషన్లు రాక కార్యదర్శుల కాలయాపన
- పట్టింపులేని పాలనా యంత్రాంగం

**సంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యాలయం ఖాళీ అయింది...జిల్లా పంచాయతీ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో గ్రామ పంచాయతీ వ్యవస్థ జిల్లాలో అస్తవ్యస్థంగా మారింది. నెలలు గడుస్తున్నా రెగ్యులర్ డీపీవో లేకపోవడంతో జిల్లా కార్యాలయంలో సిబ్బంది సైతం విధులకు హాజరుకావడం లేదు. దీంతో పంచాయతీ కార్యదర్శుల బాధలు వర్ణణాతీంగా మారాయి. అయినప్పటికీ జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వందలాది మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. డీపీవో లేకపోవడంతో పంచాయతీలలో పన్నులు, పారిశుద్ధ్యం ఇతరత్రా పనులు మూలనపడ్డాయి. ఇంచార్జిగా జడ్పీ సీఈవోకు బాధ్యలు అప్పగించడం వల్ల పని ఒత్తిడి తీవ్రమవడంతో పంచాయతీల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నెలల తరబడి జిల్లా పంచాయతీ కార్యాలయం నిస్తేజంగా మారినా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వారి పనితీరుకు అద్దంపడుతుంది..**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో బదిలీ జరిగి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రెగ్యులర్ డీపీవోను నియమించక పోవడంతో ఇటు పంచాయతీలు, అటు కార్యదర్శుల విధులు అస్తవ్యస్థంగా మారాయి. ఇక్కడ డీపీవోగా పనిచేసిన సాయిబాబా కొన్ని నెలల క్రితం బదిలీ అయ్యారు. దీంతో జడ్పీ సీఈవోకు అదనపు బాధ్యతలను అప్పగించారు. పెద్ద వ్యవస్థ కలిగిన జడ్పీ సీఈవోకు బాధ్యతలు అప్పగించడంతో రెండు శాఖలకు న్యాయం చేసే పరిస్థితి లేకుండా పోయింది. మరోవైపు ఇటీవలిగా పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు రావడంతో పంచాయతీ శాఖ నిర్వహణ మరింత దారుణంగా మారింది.

### ఆరేళ్ళుగా రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూపులు

జిల్లాలో సుమారు 450 మంది వరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. వీరందరికి నాలుగేళ్ళ తర్వాత రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు అందించాలి. అయితే 2019 నుంచి రెగ్యులర్ ఉత్తర్వుల కోసం జూనియర్ కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు. యూనియన్ తరపున పోరాడితే కొంతమందికి రెగ్యులర్ ఉత్తర్వులు ఇచ్చారని, ఇంకా చాలా మంది అవస్థలకు గురవుతున్నారని పలువురు వాపోయారు. రెగ్యులర్ డీపీవో లేకపోవడం వల్లనే ఇదంతా జరుగుతుందని తెలిపారు. ఇటీవల సిర్గాపూర్ మండలం పోచాపూర్ పంచాయతీలో పనిచేసిన జూనియర్ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. అయితే గ్రేడ్-4 రెగ్యులర్ ఉత్తర్వులు రాకపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడింది. అతనికి రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో పాటు కుటుంబంలో ఒకరికి లభించాల్సిన ఉద్యోగం కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఇలా చాలామంది జూనియర్ కార్యదర్శులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. తమకు ఏదైనా జరిగే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

### మూలనపడ్డ పదోన్నతులు...

జిల్లాలో పనిచేస్తున్న సర్వీసు కలిగిన కార్యదర్శులకు రావాల్సిన పదోన్నతి కూడా ఆగిపోయింది. నోషనల్ ప్రమోషన్లు పొందాల్సిన ఉద్యోగులు రెగ్యులర్ డీపీవో లేకపోవడంతో వారి జాబితా లిస్టు తయారు చేయలేదు. దీంతో వారి ప్రమోషన్లు ఆగిపోయాయి. ఈ విషయంలో ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పర్యటన చేసినప్పుడు విన్నవించుకోగా అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయింది. ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని త్వరగా జాబితా సిద్ధం చేసి పంపించాలని కోరినా పట్టించుకున్న అధికారులు లేరు. గ్రేడ్ 3 ఉద్యోగులకు గ్రేడ్-2, గ్రేడ్-1 పదోన్నతులు రావాల్సిన వారు ఎదురుచూపులతోనే కాలం వెళ్ళదీస్తున్నారు.

### తనిఖీలు శూన్యం...

గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు, నిరంతర పనులు మూలనపడ్డాయి. కార్యదర్శులు సమస్యలను విన్నవించుకోవడానికి జిల్లా కార్యాలయానికి వెళ్తే అధికారులు కూడా కనిపించకుండా పోయారని పలువురు కార్యదర్శులు వాపోయారు. డీపీవో బదిలీ కావడంతో ఏవో సైతం సెలవుపై వెళ్ళడంతో కార్యాలయం ఖాళీగా కనిపిస్తోందని, తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంచార్జిగా ఉన్న సీఈవో తమ గోడు వినే దుస్థితి లేదని చెప్పారు. దీంతో పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయతీలలో విధుల నిర్వహణ కొరవడింది. తనిఖీలు లేకపోవడంతో ఇష్టారీతిగా మారింది. పంచాయతీలలో పన్నుల వసూలు, పారిశుద్ధ్యం పనులు పట్టించుకునే వారు కరువయ్యారు. అంతేగాకుండా వేతనాలు సైతం సరిగా రావడం లేదని పలువురు వాపోయారు. ఎంపీవోలు, డీఎల్పీవోలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పంచాయతీ అధికారిగా ప్రస్తుతానికి ఇదే శాఖకు చెందిన డీఎల్పీవోలకు బాధ్యతలు అప్పగిస్తే కనీసం తమ గోడు వినేవారని, ఇప్పటికైనా రెగ్యులర్ డీపీవోను వెంటనే నియమించాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.







# కబ్జాకోరల్లో హెచ్ఎండీఏ భూమి !?

## తెల్లాపూర్‌లో అక్రమార్కుల బరితెగింపు

- ఫిర్యాదులు చేసినా బుట్టదాఖలే...
- తహసీల్దార్ లేఖ రాసినా చర్యలు శూన్యం
- అధికారుల స్తబ్దతపై తీవ్ర విమర్శలు

**కంచే చేను మేసిన చందంగా అధికారుల నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంది...ఏకంగా హెచ్ఎండీఏ భూమికి ప్రకటించి హద్దులు ఏర్పాటు చేసినా అక్రమార్కులు హద్దులను చెరిపేసి బహుళ అంతస్తులను కట్టడం, ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు, ఏకంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా దరఖాస్తులను బుట్టదాఖలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి...అక్రమార్కులకు అండగా అధికారులు ఉండడం వల్లనే ఈ దురాగతం కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ పరిధిలో హెచ్ఎండీఏ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. సర్కారు భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు చేస్తున్న పని చూస్తే నోరువెళ్ళబెట్టాల్సిందే.**


ప్రభుత్వ భూమి కాజేస్తున్న మాయగాళ్ళు!?
తెల్లాపూర్‌లో హెచ్ఎండీఏ భూములపై కన్ను


ప్రభుత్వ భూమి కాజేస్తున్న మాయగాళ్ళు!?
తెల్లాపూర్‌లో హెచ్ఎండీఏ భూములపై కన్ను


**రామచంద్రాపురం, సిరి న్యూస్ 27 :** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ పరిధిలో హెచ్ఎండిఏకు చెందిన భూమి ఆక్రమణకు గురైందనే ఆరోపణలపై ప్రజావాణి ద్వారా అధికారులకు ఫిర్యాదు అందినా, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, హెచ్ఎండిఏ విభాగాల మధ్య సమన్వయం లోపంతో అక్రమ నిర్మాణాలు వేగంగా ముందుకు సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఒకసారి అపార్ట్‌మెంట్లు పూర్తై అమాయక కొనుగోలుదారులు ప్రవేశిస్తే భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టమనే ఉద్దేశంతోనే ఆక్రమణదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందనే భావన బలపడుతోంది. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుపై రామచంద్రాపురం గత తహసీల్దార్ సంయుక్త సర్వే నిర్వహించి భూహద్దులు నిర్ధారించాలని జాయింట్ కలెక్టర్‌కు లేఖ రాసినట్లు సమాచారం. అయితే ఆ లేఖపై ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోకపోవడంతో ఫైలు పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.

### ఫిర్యాదుల కాలక్రమం...

హెచ్ఎండీఏ భూమిని అక్రమార్కులు కబ్జా చేస్తున్న విషయంలో నవంబర్ 2024లో ఉన్నత స్థాయి విన్నపం మేరకు తెలంగాణ రెవెన్యూ శాఖ నుంచి సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లెటర్ నంబర్ B/10069/2024 ద్వారా ఆదేశాలు అందాయి. జనవరి 2025లో ప్రజావాణి ద్వారా రిఫరెన్స్ ఐడీ జేసీ001/E/2025/00060 అధికారిక ఫిర్యాదు నమోదు చేశారు. మే 2025లో రామచంద్రాపురం తహసీల్దార్ ఆక్రమణను ధృవీకరిస్తూ ఆర్డీవోకు లెటర్ నంబర్ B1/4298/2024 ద్వారా లేఖ అందించారు. ఇన్ని అధికారిక పత్రాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి కూల్చివేతలు, స్టే ఆర్డర్లు జారీ కాకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. అక్రమ నిర్మాణాలు పూర్తయితే ప్రభుత్వ భూమి శాశ్వతంగా అన్యాక్రాంతం కావడమే కాకుండా, వాటిని కొనుగోలు చేసే సామాన్య ప్రజలు భవిష్యత్తులో తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి రావచ్చని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూములపై నిర్మించిన కట్టడాలు ఎప్పుడైనా కూల్చివేతకు గురయ్యే అవకాశం ఉన్నందున కొనుగోలుదారులకు చట్టపరమైన రక్షణ అనిశ్చితమని వారు స్పష్టం చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఫిర్యాదు మార్గాలను ఆశ్రయించిన ఒక స్థానిక పౌరుడు, ఉన్నతాధికారుల స్పందనలు కేవలం లేఖలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో అమలు జరగలేదని ఆధారాలతో వెల్లడించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా? లేక అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు చూస్తూనే ఉంటారా? అన్నది ఇప్పుడు ప్రజల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

**( మరిన్ని వివరాలు త్వరలో... )**




GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR, RAMCHANDRAPURAM MANDAL,
SANGAREDDY DISTRICT

Lr.No.B1/4298/2025

Dated: 26.05.2025

To
The Revenue Divisional Officer,
Sangareddy Division,
Sangareddy District

Sir,

Sub:- PrajaVani – Sangareddy District & Division – Ramachandrapuram Mandal – Tellapur Village - Prajavani petition filed by Sri G. Niranjan Rao – Detailed report submitted – Reg.

Ref:- A/o. Grievance filed by Sri G. Niranjan Rao vide No JC001/E/2025/00030 & JC001/E/2025/00060

&&&&

I invite kind attention to reference cited, where in the applicant i.e., Sri G. Niranjan Rao has filed a grievance application in Prajavanivide No JC001/E/2025/00060 & JC001/E/2025/00060 regarding illegal encroachment in Govt. Land bearing Sy.No.324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal.

In this regard, it is to submit that, Sri G. Niranjan Rao, Social Worker & Telangana Activist has filed a representation before the Hon'ble Minister for Revenue, Housing & I&PR, Telangana Dated:04.11.2024 and forwarded to this office and stating that, illegal occupation of land in Sy.No 324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal, Sangareddy District. Vide this office Lr.No.B/10069/2024, Dated:20.11.2024 has addressed a letter to the District Collector , Sangareddy with a request to kindly address a letter to the Assistant Director, Survey & Land Records, Sangareddy, HMDA to conduct Joint Inspection along with Revenue Officials to survey the subject lands and to fix the boundaries for protecting the Govt. Lands form the encroachers.

Further, the Adverse news published in Golkonda Times News paper with a caption of " **Kasulaku Kakkurthi .. Kabjalaku Erra Tivach**" & in Nava Telangana News paper with a caption of " **C.M., Manthrula Aadeshalu Bekhathar** ", Dated: 08.02.2025 in respect of the Sy.No.324 situated at Tellapur village of Ramachandrapuram Mandal. Vide this office Lr.No.B/10069/2024 Dated:10.02.2025 letter has addressed to the District Collector, Sangareddy with request to address a letter to the Assistant Director, Survey & Land Records, Sangareddy, HMDA authorities to conduct Joint Inspection along with Revenue Officials to survey the subject lands and to fix the boundaries for protecting the Govt. Lands form the encroachers.

In view of the above, I request to issue necessary instructions to the concern authorities to protect the valuable Government land in respect of the Sy.No.324 situated at Tellapur village of Ramachandrapuram Mandal.

This is submitted for kind information and necessary action.

Yours faithfully,


Encl: (As above)

Tahsildar, 26/5/25
Ramachandrapuram (M)

Copy submitted to the applicant Sri G. Niranjan Rao , @5251, BHEL Mac Society, BHEL, Ramachandrapuram, Cell: 9652999369.

Copy submitted to the District Collector, Sangareddy for favour of kind information.

Copy submitted to the Revenue Divisional Officer, Sangareddy for favour of kind information.



# రూ.228.40 కోట్లు ఎగ్గొట్టిన మిల్లర్లు!

## సిఎంఆర్ డబ్బులను ఇతర వ్యాపారాల్లోకి మళ్లింపు ?

- ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులిచ్చినా స్పందన కరువు
- ఏండ్లు గడుస్తున్నా సొత్తు రికవరీలో అధికారుల నిర్లక్ష్యం
- మెదక్ జిల్లాలో 14 డిఫాల్ట్ రైస్ మిల్లులు
- బియ్యం దొంగలపై కొత్త కలెక్టర్ స్పందిస్తారా ?

*(సురేందర్ రెడ్డి)*

***మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 27(సిరి న్యూస్)***

మెదక్ జిల్లాలో కొందరు రైస్ మిల్లుల అక్రమాలు అడ్డు అదుపు లేకుండా పోయాయి. అధికారుల అండ, పర్యవేక్షణ లోపంతో సర్కారుకు కుచ్చుటోపీ పెట్టి రూ.కోట్లు వెనకేసుకున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)కోసం ప్రభుత్వం ఇచ్చిన దాన్యాన్ని బియ్యంగా మార్చి ఇతర రాష్ట్రాల్లో అమ్మేశారు.వచ్చిన డబ్బులను రియల్ ఎస్టేట్ తో పాటు ఇతర వ్యాపారాల్లోకి మళ్ళించిన రైస్ మిల్లర్లు రూ వందల కోట్లు సంపాదించినట్లు తెలుస్తోంది. మిలర్లకు రికవరీ యాక్ట్ నోటీసులు పంపగా ముగ్గురు రైస్ మిల్లర్లు కొన్ని డబ్బులు మాత్రమే చెల్లించి చేతులెత్తేశారు. మిగితా వాళ్ళు ఏండ్లు గడుస్తున్న చెల్లించకుండా మొండికేస్తున్నారు.అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ చోరువ తీసుకుంటే సిఎంఆర్ డబ్బులు వసూలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లా ఏర్పడినప్పటి నుంచి సివిల్ సప్లై శాఖలో పని చేసిన అధికారులు రూ కోట్ల లో డబ్బులు సంపాదించుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.



### *14 రైస్ మిల్లులు.. బకాయిలు రూ 228.40 కోట్లు*

మెదక్ జిల్లాలో సుమారు 160రైస్ మిల్లులు ఉండగా వాటిలో 14 మంది మిల్లర్లు సిఎంఆర్ కు ఇచ్చిన దాన్యాన్ని దారి మళ్ళించి డిఫాల్టర్ లు గా తేలారు.ఒక్కొక్క రైస్ మిల్లు యొక్క బకాయిలను పరిశీలిస్తే పాపన్నపే మండలం నార్సింగి లోని శ్రీ భార్గవ రైస్ ఇండస్ట్రీస్ 1,58,51,004.48రూపాయలు, మసాయిపేట లోని శ్రీ చైతన్య రైస్ మిల్ 4,98,25,632.62రూపాయలు, శివ్వంపేట మండలం కొత్తపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మి రైస్ మిల్ 5,26,32,317.85 రూపాయలు, నర్సాపూర్ లోని శ్రీపాద రైస్ ఇండస్ట్రీస్ 17,49,92,343.67 రూపాయలు, నర్సాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ 36,05,71,744.80 రూపాయలు, నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ లోని శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ 20,38,40,995.00 రూపాయలు, రామాయంపేట మండలం కాట్రియాల్ లోని భవాని బిన్నిరైస్ మిల్ 16,14,80,783.61,హవేలి ఘనపూర్ మండలం వాడి గ్రామంలోని శారద ట్రేడర్స్ 5,08,35,878.53:రూపాయలు, నర్సాపూర్ లోని శ్రీ సాయి కృప ట్రేడర్స్ 1,01,22,909.98 రూపాయలు, హవేలి ఘనపూర్ మండలంలోని సర్ధన గ్రామంలో గల చాముండేశ్వరి ట్రేడర్స్ 7,52,71,258.13రూపాయలు, మెదక్ మండలం పాతూర్ లోని సాయి సంతోషి రైస్ ఇండస్ట్రీస్ 49,43,46,130.09 రూపాయలు, నర్సాపూర్ లోని మహాలక్ష్మి రైస్ మిల్ 28,28,82,968.02 రూపాయలు, నర్సాపూర్ లోని వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ 28,28,82,968.02 రూపాయలు, హవేలి ఘనపూర్ లోని వీరభద్ర ఇండస్ట్రీస్ 6,86,54,396.78 రూపాయలు ఏండ్ల తరబడి బకాయిలు ఉన్నాయి. 14 మిల్లుల మొండి బకాయిలు మొత్తం కలిపి రూ 228,40,91,351.58 కోట్లు ఉన్నాయి.వందల కోట్ల రూపాయల బియ్యం బకాయిలు ఉన్నా సివిల్ సప్లై విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్లు పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఈ వ్యవహారం లో పెద్ద ఎత్తున చేతులు మారాయనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లయ్ అధికారులు సంబంధిత మిల్లరలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చేతులెట్టేసినట్లు విమర్శలు వస్తున్నాయి. జిల్లాలోని డిఫాల్ట్ రైస్ మిల్లులు దశాబ్దా కాలం పాటు బకాయిలు ఉన్నట్లు సివిల్ సప్లై అధికారులు వెల్లడించిన లెక్కలు చెబుతున్నాయి.

### *బియ్యం దొంగలపై కొత్త కలెక్టర్ ఏలా స్పందిస్తుందో*

ఏండ్ల తరబడి ప్రభుత్వానికి చెల్లించిల్సిన వందల కోట్ల రూపాయల బియ్యం దొంగలపై కొత్తగా కలెక్టర్ గా నియమితులైన ప్రతిమా సింగ్ ఏ విదంగా స్పందిస్తుందోనని ప్రజా సంఘాల నేతలు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయలు రికవరీ పై కలెక్టర్ స్పందించి డబ్బులు రికవరీ చేసి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన, రిటైర్డ్ అయిన రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు మిలర్లకు వత్తాసు పలికి కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం. వారిపై ఏసీబి తరహా తనిఖీ లు చేపడితే వందల కోట్ల ఆస్తులు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల మొండి బకాయిలపై సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ సిఎంఆర్ బకాయిలు వసూలు చేస్తామని, బాద్యులపై చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. మంత్రి ఆదేశాలను పాటిస్తారా లేదంటే బేఖాతరు చేస్తారా అనేది వేచి చూడాల్సిందే.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎక్కడి సమస్యలు అక్కడే

- పేరుకుపోతున్నా చెత్తాచెదారం
- చెత్త బండి వచ్చిన మారని ప్రజలు
- అవగాహన కల్పించడంలో విఫలం
- వార్డు కౌన్సిలర్లతో సాధ్యమయ్యేనా

**గుమ్మడిదల ఫిబ్రవరి 27 (సిరి న్యూస్ )** గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుం ది. నిత్యం మున్సిపాలిటీ పరిధిలో చెత్త బండ్లను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజల అవగాహన రాహిత్యమా అధికారుల పర్యవేక్షణ లోపమా అర్థం కాని పరిస్థితి ఎదురవుతుంది. నిత్యం చెత్తను సేకరించే బండ్లు ఇంటింటికి వస్తున్న వార్డులలో ఎక్కడపడితే అక్కడ చెత్తను పారబోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ శాఖ అధికారులు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ ఆ బోర్డుల వద్దనే విధిగా చెత్తను వేస్తున్నారు. ఈ విషయంలో ప్రజలలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో అధికారులు వార్డు ప్రజలతో చైతన్య సదస్సులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది.





### చెత్త బండి వచ్చినా మారని ప్రజలు

మున్సిపాలిటీ చెత్త బండ్లు ప్రతిరోజూ నిర్దిష్ట సమయాలకు వార్డుల్లో తిరుగుతున్నప్పటికీ, కొంతమంది ప్రజలు చెత్తను సమయానికి అందించకపోవడం వల్ల సమస్య పూర్తిగా పరిష్కారం కావడం లేదు. చెత్త బండి వెళ్లిపోయిన తరువాత రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం కొనసాగుతుండటంతో పారిశుధ్య పరిస్థితులు దెబ్బతింటున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ, ప్రజల్లో సరైన అవగాహన మరియు బాధ్యతాభావం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల దుర్వాసన, దోమల పెరుగుదల, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పారిశుధ్యాన్ని కాపాడటం కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని అధికారులు స్పష్టం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలు సహకరిస్తేనే చెత్త సమస్య శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

### వార్డు కౌన్సిలర్లతో మార్పు సాధ్యమా?

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వార్డు కౌన్సిలర్లపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. పేరుకుపోయిన చెత్త సమస్య, పారిశుధ్య లోపాలు, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటివరకు "ఎక్కడి సమస్యలు అక్కడే" అన్న పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో, కొత్త పాలకవర్గం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. చెత్తను సమయానికి బండికి అందించడం, పారిశుధ్య నిబంధనలు పాటించడం వంటి అంశాల్లో ప్రజలు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు గానీ పాలకమండలి సభ్యులు గానీ ప్రజలకు అవగాహన కల్పించి వార్డులలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

### అవగాహన సదస్సులు నిర్వహించాలి

అధికారులు, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే గుమ్మడిదల మున్సిపాలిటీలో పరిశుభ్రత తోపాటు అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచిస్తున్నారు. మాటలకే పరిమితం అవుతుందా? లేక కార్యరూపం దాల్చుతుందా? అన్నదే ప్రశ్నార్థకంగా మారింది



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

- ఇందిరమ్మ ఇళ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి, ఫిబ్రవరి 27(సిరి న్యూస్):** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బిహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని, ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్‌కు అనుగుణంగా గ్రామ పంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగ ణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిర మ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల గ్రౌం డింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపు ల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇంది రమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి, ఫిబ్రవరి 27:(సిరి న్యూస్)** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ ), అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.






# నాన్ లోకల్ కొంపముంచిందా?

- గెలిచే స్థానాల్లోనూ కాంగ్రెస్ పరాజయం
- అభ్యర్థుల ఎంపికలో పొరపాటే కారణమా?

**రామాయంపేట, ఫిబ్రవరి 27(సిరి న్యూస్)** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను గెలుచుకున్న విషయం తెలిసిందే.. అందులో భాగంగానే మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీనీ కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుంది. అయితే ఈ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. అందులో అధికార కాంగ్రెస్ పార్టీకి 8, టిఆర్ఎస్ పార్టీకి మూడు, భారతీయ జనతా పార్టీకి ఒకటి చెప్పనా వార్డులు దక్కాయి.. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. అయితే 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కి 8 సీట్లు వచ్చినా, ఇంకా కొంత కష్టపడి ఉంటే మరో మూడు కూడా వచ్చేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కొంతమంది తప్పిదాల వల్ల ఆ మూడు సీట్లు రాకుండా ప్రచారం జరుగుతుంది.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు కీలక వార్డుల్లో ఆ పార్టీ ఓటమి పాలు కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి మంత్రం, అధికార బలం ఉన్నప్పటికీ.. అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లు, అంతర్గత పరిణామాలు ఓటమికి ప్రధాన కారణాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### 10వ వార్డు: మాట తప్పిన నాయకత్వం.. ఓటర్ల తిరస్కారం!

ఈ ఎన్నికల్లో అత్యంత చర్చనీయాంశమైన వార్డు 10వ వార్డు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా బరిలోకి దిగారు. అయితే, ఈ వార్డులో గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్గా చింతల రాధా భవాని యాదగిరి పోటీ చేసి విజయం సాధించారు. అయితే అప్పుడు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. చైర్మన్ సీటు ను కూడా ఆ పార్టీ దక్కించుకుంది.. ప్రతిపక్ష కౌన్సిలర్ గా ఉన్న ఆమె తన వార్డును పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

### అభివృద్ధి శూన్యం:

గతంలో కాంగ్రెస్ నుండి గెలిచిన రాధా భవాని యాదగిరి, "వార్డు అభివృద్ధి కోసమే మారుతున్నాం" అంటూ అప్పట్లో బిఆర్ఎస్ (BRS)లో చేరారు. అయితే, అధికార పార్టీలో ఉన్నప్పటికీ వార్డులో ఎలాంటి ఆశించిన అభివృద్ధి పనులు చేయలేదనే అసంతృప్తి ఓటర్లలో బలంగా ఉండబట్టే ఈసారి ఆ వార్డు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయలేదని ప్రచారం జరుగుతుంది..

### విశ్వసనీయత దెబ్బతిన్న తీరు: మాజీ కౌన్సిలర్ రాధా భవాని యాదగిరి

మళ్లీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంది. టికెట్ కోసం చివరి నిమిషం వరకు ఆమె ప్రయత్నించింది. అయితే ఆమెకు ఈసారి పార్టీ అధిష్టానం టికెట్ నిరాకరించింది. టికెట్ దక్కకపోయినా రాధా భవాని యాదగిరి అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా తరపున ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. "తిరిగి అధికార పార్టీకే ఓటేస్తే అభివృద్ధి చేస్తాం" అని ఆమె చేసిన విన్నపాలను ఓటర్లు నమ్మలేదు. గతంలో అవకాశం ఉన్నా చేయని వారు, ఇప్పుడు చేస్తామంటే ఎలా నమ్ముతామని ప్రజలు ప్రశ్నించారు. పార్టీలు మారడం..అభివృద్ధి లేకపోవడం అనే అంశాలే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు అడ్డుగోడగా మారాయి.

### 5వ వారు: 'నాన్-లోకల్' ముద్రతో పుష్పాంజలికి చుక్కెదురు..

ఐదో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పుష్పాంజలి రమేష్ రెడ్డి పరాజయం పాలయ్యారు. ఆమె భర్త రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనప్పటికీ, ఆమె కోమటిపల్లికి చెందిన వారు కావడంతో ప్రత్యర్థులు 'నాన్‌లోకల్' (స్థానికేతర) కార్డును బలంగా ప్రయోగించారు. స్థానికంగా అందుబాటులో ఉండరనే ప్రచారం ఓటర్లను ప్రభావితం చేయడంతో, బలమైన అభ్యర్థిగా భావించినప్పటికీ ఓటమి తప్పలేదు.

### 2వ & 8వ వారులు: వ్యూహాత్మక లోపాలు

2వ వార్డు: ఇక్కడ అభ్యర్థి ఎంపికపై పార్టీ నాయకులే పెదవి విరుస్తున్నారు. స్థానిక సామాజిక, రాజకీయ సమీకరణాలను విస్మరించి అభ్యర్థిని ఖరారు చేయడం పరాజయానికి దారితీసింది.

### 8వ వార్డు:

ఈ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టిన తీరు కేవలం 'నామమాత్రపు పోటీ' కోసమే అన్నట్లుగా సాగింది. బలమైన ప్రచారం, సరైన వ్యూహం లేకపోవడం ఇక్కడ ఓటమికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

# కుట్రలు పటాపంచలు

- కడిగిన ముత్యంలా కవితక్క.
- కుట్రదారులకు చెంపదెబ్బ కొట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం.
- తెలంగాణ జాగృతి మెదక్ జిల్లా నాయకులు వీరప్పగారి రమేష్ గౌడ్



**మెదక్ , ఫిబ్రవరి 27(సిరి న్యూస్)** తెలంగాణ జాగృతి కవితక్క పై కుట్ర దారులకు చెంప దెబ్బ కొట్టినట్లు విధంగా న్యాయస్థానం క్లీన్ షీట్ ఇచ్చిందని మెదక్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు వీరప్పగారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఈరోజు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరమని కవితక్క పై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం జరిగిందన్నారు.సిపిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత అక్క తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని తెలిపారు.నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది అని చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనమన్నారు.తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెప్ప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు. రాజకీయంగా సహాకరించాని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి పార్టీకి బుద్ధి చెబుతారని వీరప్పరి రమేష్ గౌడ్ అన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రి కవితక్కనే అని హితావు పలికారు.

# విశ్వకర్మల ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యం

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ ఫిబ్రవరి 27(సిరిన్యూస్)** విశ్వకర్మల ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళావృత్తులు, కళలను , చేతివృత్తులను ప్రోత్సహించి విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధికి చేదోడు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విశ్వకర్మల పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడారు. వారికి త్వరలోనే టూల్ కిట్స్ అందిస్తామన్నారు. విశ్వకర్మల ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. విశ్వకర్మల ఆర్దిక అభివృద్ధి ఈ పథకం ద్వారా సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, విశ్వకర్మ పథకం లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

- కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వైఫల్యాలే...
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం.. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు...
- -దివంగత నేత ఆర్. పోచయ్య కుమారుల చేరిక....



**రామాయంపేట, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు చేసింది ఏమీ లేదనీ, అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. రామాయంపేట మండలంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం సిద్దిపేటలోని మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామాయంపేట కు చెందిన పలువురు నేతలు గులాబీ తీర్థం పుచ్చుకున్నా రు. వారికి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### దివంగత నేత ఆర్. పోచయ్య కుమారుల చేరిక

ఈ చేరికల్లో ప్రధానంగా రామాయంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అప్పటి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దివంగత రొయ్యల పోచయ్య కుమారులు రొయ్యల నవీన్, రొయ్యల మధుకర్ ఉండటం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన రొయ్యల పోచయ్య కుటుంబం నుంచి వీరు బీఆర్ఎస్‌లో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వీరితో పాటు రాచూరి శ్రీను, మధునాల శ్రీకాంత్, ఎల్టీ అరుణ్ కుమార్, రొయ్యల శివ, వంశీ, శ్యామ్ తదితరులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

### కాంగ్రెస్ వైఫల్యాలే మాకు బలం: హరీష్ రావు

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గమనిస్తున్న ప్రజలు, తిరిగి బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఉండి ప్రజల సమస్యలపై, ప్రజల పక్షాన పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వర్, హస్నుద్దీన్, పోల్కం నాగార్జున, పోచమ్మల అశోక్, శ్రీకాంత్ సాగర్, పాతూరి సాయి, బసన్నపల్లి శ్రీనివాస్, మల్లేశం,జొన్నల బాలు, మద్దూరి బాను, కోడపర్తి నిరంజన్, అల్లాడి వెంకటి, రెవెల్లి వినయ్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముందుగా మనం భారతీయులం

- గీతం ఫెస్ట్‌లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను

**పటాన్ చెరు, ఫిబ్రవరి 27, (సిరి న్యూస్):** మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారి చూపిన, దిశానిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళల్లో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మనం విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు. ఆధునిక పోకడలు (ట్రెండ్) ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి (మైండ్ సెట్) మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువ కూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు. అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం (ఈగో), ఒత్తిడి (స్ట్రెస్), లేదా మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. 'కల్తీకి ఏదీ అనర్హం కానట్టు' వ్యవస్థ తయారైందని, చివరకు మనం తినే పళ్ళు కూడా కల్తీ కావడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. యువత సంఘటితమై, నడుం బిగించి కల్తీ నిరోధానికి ఉద్యుక్తులు కావాలని బోయపాటి సూచించారు. సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థి కీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ-I చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు. ఇదే సమయానికి మరో కార్యక్రమం ఉన్నా, కేవలం గీతంతో ఉన్న అనుబంధమే ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిందన్నారు. మున్ముందు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, వీలును బట్టి తప్పని సరిగా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఆయనను వేదికపైకి ఆహ్వానిస్తూ, విద్యార్థి సంధాన కర్తలు చేసిన సంభాషణ పై వివరణ ఇస్తూ, గాలి లో సుమో లు లేచినా, నిజమైన యుద్ధ ట్యాంకు పైనుంచి హీరో దిగినా, ఆయా పాత్రలు, సన్నివేశాలు, సందర్భం, నేపథ్యానికి తగ్గ భావోద్రేకాలను (ఎమోషన్స్) చూపడానికే నని బోయపాటి స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, హైఎనర్జీ డీజే సెట్ వంటివి విద్యార్థులను అలరిస్తున్నాయి.

# విసిబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ

- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలి
- విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- నెలవారి నేర సమీక్షా సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి శ్రీనివాస రావు



**మెదక్, ఫిబ్రవరి 27(సిరిన్యూస్)** జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధితజిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, ఎన్‌బీడబ్ల్యూస్, మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసుల్లో నిర్ణీత గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి దోషులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ రెండు గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికతో విని స్పందించాలని సూచించారు. క్యూఆర్టీలు జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాయని, ఇందుకు ఐజీ ప్రశంసలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రశంస పత్రాలతో ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు జర్జ్, రేణుక రెడ్డి, మహేష్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, జిల్లా ఎస్సైలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర మ్యాన్‌హోల్ తొలగింపు

- నూతన మ్యాన్‌హోల్ ఏర్పాటు
- స్పందించిన మున్సిపల్ అధికారులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి వేదికగా నిలుస్తున్న సిరి దినపత్రిక కథనానికి స్పందన లభించింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 7వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సమీపంలో "మ్యాన్యువల్‌కు మూత లేక ప్రమాదం" అనే శీర్షికతో సిరి దిన పత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ కథనాన్ని గమనించిన మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, వార్డు కౌన్సిలర్ కిషన్ తో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసే పరిస్థితిలో ఉన్న పాత మాన్యువల్‌ను తొలగించి, అక్కడ నూతన మాన్యువల్‌ను ఏర్పాటు చేశారు. అదనంగా బలమైన మూతను అమర్చడంతో భవిష్యత్తులో ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాత్రి వేళల్లో ఈ రహదారి గుండా వెళ్లే పాద చారులు, వాహనదారులకు ఇది పెద్ద ప్రమాదంగా మారే అవకాశముండగా, సమయానికి తీసుకున్న చర్యలతో ఆ ప్రమాదం నివారించబడింది. వార్డు కౌన్సిలర్ కిషన్ తో పాటు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని నూతన మాన్యువల్ను ఏర్పాటు చేసినందుకు అవార్డు ప్రజలు వారిని అభినందించారు.




మ్యానువల్‌కు మూత లేక ప్రమాదం

# స్వయం పాలనలో ముందడుగు వేసిన విద్యార్థులు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతిరోజు ఒకరితో ఒకరు ఆటపాటలు, పాఠాలు పంచుకుంటూ కలిసి చదువుకునే విద్యార్థులే ఆ రోజున బోధకుల బాధ్యతలు స్వీకరించి తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం విశేషం. వివిధ విషయాల్లో స్పష్టతతో, ఆత్మవిశ్వాసంతో పాఠాలను వివరించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల బోధన శైలిని అనుకరిస్తూ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరణ ఇచ్చారు.జిల్లా విద్యా ధికారిగా మదన్, మండల విద్యాధికారిగా ఉదయ్, జిల్లా కలెక్టర్ గా శ్రావ్య, ప్రధానోపాధ్యాయురాలుగా సంజనతో పాటు 40 మంది విద్యార్థులు సబ్జెక్టు టీచర్లుగా వ్యవహరించారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, వేదికపై మాట్లాడే ధైర్యం వస్తుందని ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. ఉత్తమ విద్యా బోధన అందించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పెంచలయ్య, రమేష్, ప్రభాకర్ రెడ్డి, శివకుమార్, సుజాత,అప్పిరెడ్డి, సువర్చల, ఈశ్వరయ్య, రాజేశ్వరి,చిత్ర ప్రియ,రజిని కుమారి, విజేత కుమారి, బబిత,రత్న తదితర ఉపాధ్యాయ బృందం సమన్వయం చేశారు.

- ఒక రోజు టీచర్ గా మారిన విద్యార్థులు
- బాధ్యతలు చేపట్టిన విద్యార్థుల బృందం ప్రధానోపాధ్యాయులు నీరజ

# పదో తరగతి విద్యార్థుల లక్ష్యం ఉన్నత శిఖరాలే కావాలి



- కష్టపడి చదివితేనే మెరుగైన భవిష్యత్తు
- ఆత్మవిశ్వాసంతో ముందడుగు అవసరం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే తన సొంత నిధులతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు చేతిరాత వ్యక్తిత్వ వికాస వక్త న్యూస్ రీడర్ యజమద్ ఎజాజ్ అహ్మద్ పర్యవేక్షణలో తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో కీలక దశ అని, ఈ సమయంలో క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో మంచి అవకాశాలు సాధించవచ్చన్నారు. ప్రతిరోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని, పాఠ్యపుస్తకాలతో పాటు సాధారణ జ్ఞానం మరియు నైతిక విలువలను పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం అత్యంత ముఖ్యమని తల్లిదండ్రులు, గురువుల మార్గదర్శకత్వాన్ని అనుసరించాలని తెలిపారు. మొబైల్ ఫోన్‌లు, సామాజిక మాధ్యమాలకు అధిక సమయం కేటాయించకుండా చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే తప్పకుండా విజయాన్ని అందుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని, మంచి ఫలితాలు సాధించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని దానివైపు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మండల విద్యాధికారి పాలీన, మున్సిపల్ కమిషనర్ దశరథ, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ వెంకటరాంరెడ్డి, మాధవి సత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, మురళి, అభిశెట్టి రాజశేఖర్, సంజీవరెడ్డి, సురభి కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసిన కమిషనర్ తిరుపతి నూతన చేర్మెన్ నక్కిర్తి జనార్దన్



**జిన్నారం పిబ్రవరి 27 (సిరి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను జిన్నారం మున్సిపల్ నూతన చైర్మన్ నకిర్తి జనార్ధన్, జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది, అనంతరం జిన్నారం మున్సిపల్ లో పలు సమస్యలపై పూర్తి స్థాయిలో వివరించి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్, కౌన్సిలర్లు, పాల్గొనడం జరిగింది.

# శాశ్వత మంచినీటి సమస్యకు పరిష్కారం

- కొత్త పైప్‌లైన్ పనులు ప్రారంభం
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్ ):** వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు శాశ్వత మంచినీటి పైప్ లైన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ఎలకచెరువు నుంచి గ్రామానికి సరఫరా అయ్యే ప్రధాన పైప్‌లైన్ పాతది కావడంతో తరచూ లీకేజీలు ఏర్పడడంతో మంచినీటి సమస్య ఎదురవుతుందన్న ఉద్దేశంతో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ శుక్రవారం నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. పాత పైప్‌లైన్‌లో లీకేజీల కారణంగా సరఫరా అంతరాయం కలుగుతోందని తెలిపారు. కొత్త పైప్‌లైన్ ద్వారా గ్రామానికి నిరంతర సరఫరా అందేలా చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. పనులు పూర్తయిన తర్వాత లీకేజీలు తగ్గి సమస్యలు నివారమవుతాయని తెలిపారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా అవసరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మొగులయ్య, కాలనీవాసులు, గ్రామ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- బి ఆర్ ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- 109 లో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా



**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్ ):** 109 సర్వే నంబర్లో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ములు గోవర్ధన్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 109లో లావణ పట్టా భూములతో పాటు కబ్జా రైతుల భూములను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అన్నారు. కబ్జా రైతులకు నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కబ్జాలో ఉంటూ పంటలు పండించుకునే నిరుపేద రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న ప్రతి రైతుకు సమాన పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# టాలెంట్ టెస్ట్ సాధించిన విద్యార్థికి సన్మానం



- ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నాగేష్ కురుమ

**సదాశివపేట. ఫిబ్రవరి 27. (సిరి న్యూస్)** సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుడుపల్లి రాజనర్సింహ, మహేశ్వరి ల మొదటి కుమార్తె రుక్షిత సంగారెడ్డి జిల్లా ఫిజిక్స్ టాలెంట్ టెస్టులో మొదటి ర్యాంకు రావడం, తెలంగాణ రాష్ట్రంలో 6వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తం చేశారు. ఆమె టాలెంట్ టెస్టులో వచ్చినటువంటి స్థానాన్ని చూసిన గ్రామస్తులు కూడా సంతోషిస్తూ శాలువాలతో సత్కరించడం స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్ కురుమ మాట్లాడుతూ మీరు చదివే చదువుల్లో ఇకముందు కూడా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం రావాలని అదే రకంగా మంచి ఉన్నత చదువులు చదివి మన గ్రామానికి ఒక మంచి పేరు తీసుకురావాలని, ఇకముందు కూడా ఏ టాలెంట్ టెస్టులు ఉన్న మీరు మీ టాలెంటును ప్రదర్శించాలని చదువుపై దృష్టి పెడుతూ మునుముందుకు వెళ్లాలని కోరుతున్నట్టుగా తెలపడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, పంచాయతీ వార్డు మెంబర్లు, మల్లగారి యోహన్, మొన్నే మధు, మాజీ వార్డ్ మెంబర్లు దుర్గంబోయిని పెద్ద పోచయ్య, చిరంజీ బాపూజీ, గ్రామ పెద్దలు కవులే యాదగిరి, రామా గౌడ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గృహిణి అదృశ్యం కేసు నమోదు



**పటాన్ చెరు, పిబ్రవరి 27, (సిరి న్యూస్):** మండల పరిధి లోని ముత్తంగి న్యూ టౌన్ కాలనీ కి చెందిన మాధవి అనే వివాహిత ఈ నెల 26 వ తేదీ రాత్రి నుండీ కనిపించక పోయిందని ఆమె భర్త అప్పల నాయుడు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఎస్ ఐ విద్యా చరణ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం క్రిందట తమ స్వగ్రామం అయిన శ్రీకాకుళం జిల్లా, బూర్తి మండలం ఓపీవాడ గ్రామం నుండి బ్రతుకు దెరువు గురించి పటాన్ చెరు మండలానికి వలస వచ్చి జీవిస్తున్నట్లు తెలిపారు. తాను తన భార్యతో కలసి వచ్చి ఇక్కడ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే తన భార్య మాధవి (19) తేది 26 నాడు రాత్రి 8-20 నుండి కనిపించడం లేదన్నారు. రాత్రి తాను ఇంటికి వచ్చే సరికి, ఇంటికి తాళం వేసి ఉందన్నారు. ఆమె గురించి చుట్టు ప్రక్కల ఎంత వెతికినా, బంధువులను అడిగినా ఆచూకీ దొరకలేదని పోలీసుల కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. తన భార్య ఎత్తు : 5. 4', తెలుపు రంగులో వుంటుందన్నారు. ఆమె దగ్గర ఎటువంటి ఫోన్ లేదన్నారు. తన కు ఆముదాలవలస కు చెందిన సంతు అనే వ్యక్తిపై అనుమానం వున్నదని భర్త తన పిర్యాదు లో పేర్కొన్నారని ఎస్ ఐ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

# క్లీన్ చిట్‌తో బలపడిన తెలంగాణ జాగృతి




**రామచంద్రపురం(సిరి న్యూస్ 27):** తెలంగాణ జాగృతి నాయకత్వంపై వచ్చిన ఆరోపణలకు తెరపడిందని, కల్వకుంట్ల కవితకు లభించిన క్లీన్ చిట్ న్యాయపరమైన స్పష్టతనిచ్చిందని రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీ కృష్ణ తెలిపారు. ఈ పరిణామం రాజకీయ ఆరోపణలకు తగిన సమాధానమని ఆయన పేర్కొన్నారు. మురళీ కృష్ణ మాట్లాడుతూ, మొదటి నుంచే న్యాయంపై విశ్వాసం ఉంచామని, అదే నిజమైందన్నారు. కొన్ని నెలలుగా కొనసాగిన వివాదం కవిత వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఇబ్బందులు కలిగించినప్పటికీ ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారని చెప్పారు. కోర్టు తీర్పు రాకముందే వచ్చిన విమర్శలు అనవసరమని, రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని విస్తరించారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చిందని అన్నారు. ఇకపై కవిత మరింత శక్తితో ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారని, ఈ సంఘటనతో తెలంగాణ జాగృతి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని మురళీ కృష్ణ వెల్లడించారు. కార్యకర్తలు, మద్దతుదారులు చూపిన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నారుల ప్రతిభ అభినందనీయం



- రెండు వందలకు పైగా ప్రాజెక్టులు చేసిన విద్యార్థులు
- వివేకానంద విద్యాలయంలో ఘనంగా సైన్స్ డే
- హాజరైన జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి



**రామాయంపేట, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్)** చిన్నారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వివేకానంద విద్యాలయంలో ప్రాజెక్టుల ప్రదర్శనను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన దాదాపు 200 కు పైగా ప్రాజెక్టులను చూసిన ఆయన వాటిపై పలు ప్రశ్నలు సంధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ఉంటుందన్నారు. సైన్స్ లేనిదే ప్రపంచంలో ఏ పని చేయలేమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్ మట్టి లేకుండా నీటితో పండించే వ్యవసాయ పద్ధతులపై చేసిన ప్రాజెక్టును ఆసక్తిగా తిలకించారు. ఎంఈఓ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ఆర్గానిక్ ఫార్మింగ్, హైడ్రోపోనిక్స్, బయో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, గ్లోబల్ వార్మింగ్ వంటి ప్రాజెక్టులను వీక్షించి అభినందించారు. కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్, ఎస్సైలు విజయ్ సిద్ధార్థ, హరీష్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు అమూల్యమైన సూచనలు చేసిన అతిథులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రాంకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైన్స్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, నీరజ, జ్యోతిక తదితర ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**తూప్రాన్ ఫిబ్రవరి 27 సిరి న్యూస్** తూప్రాన్ మండలం లోని ఘనపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం పండుగ వాతావరణంల చోటు చేసుకుంది కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ఎం గా దొడ్ల అవంతిక ఎంఈఓ గా ఆకుల శ్రీనివాస్ డీఈవోగా సాయిచరణ్ వ్యవహరించారు విద్యార్థి విద్యార్థినిలే పాఠాలు బోధిస్తూ ఎంతో ఆనంద ఉత్సాహంతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సుజాత బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప రాణి జిడ్డి ఎల్లం పాల్గొన్నారు

# జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ




**వెల్దుర్తి,ఫిబ్రవరి 27, (సిరి న్యూస్):** మెదక్ జిల్లా విద్యాధికారి విజయ శుక్రవారం వెల్దుర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ కుకునూర్, పాఠశాలను సందర్శించడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల సమయం దగ్గరగా ఉందున కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని పదవ తరగతిలో మంచి ఫలితాలతో ఉత్తీర్ణత కావాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పింది వినాలని, పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతి తీసుకున్నారు, మంచి ఫలితాలు సాధించాలని, క్రమం తప్పకుండా పదవ తరగతి విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సందర్భంగా డిఇఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, TSUTF జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఉపాధ్యాయులు రవి నాగరాజు, చందర్ దామోదర్, అక్బర్ అలీ, అనురాధ,గాయత్రి సునీత, శశిరేఖ, నీలిమ,లక్ష్మీ, మొదలైన వారు పాల్గొన్నారు.



మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్ గారిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌కు పూల మొక్కను అందజేశారు.

మెదక్ ఫిబ్రవరి27(సిరిన్యూస్)

# ఉపాధ్యాయులను కించపరిచేలా కమిషన్ నివేదిక !




▪ ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు

**మెదక్ ఫిబ్రవరి,27(సిరిన్యూస్)**(విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనదని మరియు వాస్తవాలకు విరుద్ధమైనదని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నారు. శుక్రవారం పిఆర్టీయు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడి సతీష్ రావు, సామాన్య నాయక్, మరియు ఎస్టియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్కంగారి రాజగోపాల్ గౌడ్,నరేష్ లు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులని భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుందన్నారు.అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను "ఎక్కువ" గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుందన్నారు. జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుందని అందువల్ల జీతాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను "అత్యధికం"గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదని,ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించాలన్నారు.వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేదని తెలిపారు.. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదని భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారన్నారు. నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలన్నారు.సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదని అది దేశ భవిష్యత్తులో పెట్టుబడి అని పేర్కొన్నారు.సరైన మరియు గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభావంతులు, తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వృత్తి స్థిరత్వం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం —— ఈ మూడు అంశాలు కలిసే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు.తక్కువ వేతనం, అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచుకోవడానికి ఆసక్తి చూపరని ఫలితంగా విద్యారంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్థరహితమని.అవగాహన రాహిత్యం.మరియు సర్వీస్ రూల్స్ కు పూర్తిగా వ్యతిరేకం అని హెచ్చరించారు. దాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సంరాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపాధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానిని పిఆర్టీయు టీఎస్ సంఘం వ్యతిరేకిస్తుందన్నారు. హెచ్ ఎం పోస్టులకు 50% నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్థవంతంగా నడపగలరని అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపాద్యాయుల పోస్టులను కేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారన్నారు.అలాగే కొనసాగించడం సమంజసమని అలాగే కొనసాగించాలని కోరుతున్నామన్నారు.ఎంఆర్ఓ ,ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్నతుల మార్పును ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు

# టీచర్లను అవమానించేలా విద్యా కమిషన్ : తపస్



**తూప్రాన్ ఫిబ్రవరి 27 సిరి న్యూస్** తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందని శుక్రవారం రోజు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం జాల సిద్ధు అన్నారు డిఈడిని టీటిసి రద్దు చేయాలనడం ప్రీ ప్రైమరీటీచర్ కి విద్యార్హత డిగ్రీ మరియు బీఈడీ ప్రైమరీ స్కూల్ టీచర్ కు పీజీ మరియు బీఈడీ ఉండలనడం తపస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ప్రస్తుతం ఉన్న ఇంటర్ పాస్ మార్కులు 35% నుండి 45% కి పెంచాలనడం సమంజసం కాదని ఎప్ సెట్ లేకుండా ఇంటర్ సెకండ్ ఇయర్ మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు చేయలనడం సరికాదని ప్రతిభ ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలనడం ఉపాధ్యాయులను అవమానించడమే అని ఉపాధ్యాయుల ప్రతిభ మొన్న జరిగిన టెట్ ఫలితాలలో రాష్ట్రానికి తెలిసిందని వారు అన్నారు టీచర్లకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని అనడం సమంజసం కాదని దీనిని తపస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు తెలంగా ణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమయానికి పిఆర్సీ ఇవ్వకపోవడం డిఏలు బకాయిలు పేరుకుపోవడం బకాయిలను ఏక మొత్తంలో కాకుండా వాయిదాల రూపంలో ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని అన్నారు కలెక్టర్ గా పనిచేసిన ఆకునూరి మురళి ఇలాంటి నివేదిక ఇవ్వడం శోచనీయమని ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయకుండా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామనడం ప్రజాధనం వృధా చేయడమే తప్ప మరొకటి కాదని అన్నారు జిల్లా కోశాధికారి మంగ నర్సింలు ఉపాధ్యక్షులు గడీల మాధవరెడ్డి టీ నర్సింలు రవి బాబు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయలో ఘనంగా కల్చరల్ డే




**గజ్వేల్ ఫిబ్రవరి 27(సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ప్రతి ఏటా నిర్వహించే "కల్చరల్ డే" సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుండి సంస్కృతి సంప్రదాయాలను ఎంతైనా నేర్చుకోవాలని తెలిపారు. సమాజం మనకేమిచ్చిందని కాదు.. సమాజానికి మనం ఏం చేస్తున్నామో.. ప్రతి వ్యక్తి గుర్తెరిగి నడుచుకోవాలి అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలో ఆధ్యాత్మిక ప్రదర్శనలు చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. విలువలతో కూడిన విద్యను కాకతీయ హైస్కూల్ అందించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉదయం నుండి వివిధ వేషాధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా గడపడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కూడా పలకడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం



**మెదక్ ఫిబ్రవరి 27(సిరిన్యూస్)** నాలుగో తరగతి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జలగం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు. అధికారుల వేధింపులు పదోన్నతులలో అక్రమాలు జరిగాయంటూ తమ దృష్టికి వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. క్లాస్ ఫోర్త్ భవనం ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం కూడా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్ తో కలిసి నాలుగో తరగతి ఉద్యోగులు రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రిజ్వాన్ అలీ, సహాధ్యక్షులు పోచయ్య, కార్యవర్గ సభ్యులు ప్రసన్న, స్వప్న, ఝాన్సీ, ప్రతాప్, హైమద్, శకుంతల, టీఎన్జీవో నాయకులు అనురాధ, ఇక్బాల్ పాషా, పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, శివాజీ, కిరణ్, రాధా, విష్ణువర్ధన్ రెడ్డి, సతీష్, సంతోష్, శ్రీకాంత్ తదితర ఉద్యోగులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో జిల్లాను ముందంజలో ఉంచాలి

• వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**మెదక్ ఫిబ్రవరి 27(సిరిన్యూస్)** మెదక్ జిల్లాను అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందంజలో ఉండాలని మంత్రి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేర్చుతానని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు జిల్లా ప్రజలందరికి అందేలా కృషి చేస్తానన్నారు



# విద్యా వ్యవస్థకు నిధులు పెంచాలి



- బడ్జెట్ పై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలి
- ఆధునిక యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి

**మెదక్ ఫిబ్రవరి 27(సిరిన్యూస్)** ఆధునిక యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి తెలిపారు.మెదక్ పట్టణంలోని స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల (కామర్స్ అండ్ ఎకనామిక్స్ ) స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై అవగాహన 2026-27 అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు బడ్జెట్ ను ఎలా ప్రవేశపెడతారు, బడ్జెట్ ద్వారా దేశ ప్రజల యొక్క అభ్యున్నతికి ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. భారతదేశం ప్రపంచ జిడిపిలో నాలుగవ స్థానానికి చేరుతుందని , ప్రస్తుత బడ్జెట్ మూడు కర్తవ్యాలపై జరిగిందని వాటిలో ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర సంబంధాలను ఏ విధంగా ఉంటాయో సూచించారు.ఈ బడ్జెట్లో యువశక్తి కోసం దేశంలోని విద్యార్థి యువత కోసం, ఖేలో ఇండియా అనే పథకం ద్వారా విద్యార్థులకు క్రీడల యొక్క మౌలిక వసతులను కల్పిస్తూ, వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, విద్యాభివృద్ధి కోసం మారుతున్న తరుణానికి అనుగుణంగా సైన్స్, టెక్నాలజీ, మ్యాథమెటిక్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో రాణించాలన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు నూతన ఆవిష్కరణల కోసం పారిశ్రామిక అనుబంధ, మరియు సాంకేతిక పరిజ్ఞాన సంస్థలలో పనిచేసే విధంగా ప్రత్యక్ష అనుభవం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.భారతదేశ జనాభా లో 50% పైగా మహిళలు ఉన్నారని వారికోసం నారీ శక్తి అనే పథకం ద్వారా షీ మార్ట్ మరియు వ్యక్తిగతంగా వ్యాపారం చేసుకునే వారికి రుణ సహాయం, మహిళా విద్యార్థులకు ఉండే ప్రయోజనాలను వివరించారు. రైతుల కోసం ప్రత్యేకంగా బడ్జెట్లో భారత్ విస్తార్ అనే యాప్ ను ప్రవేశపెట్టి పంటలను ఏవిధంగా సంరక్షించాలో శాస్త్రవేత్తల సూచనలు లభిస్తాయన్నారు. సోలార్ పంపుసెట్లు, సోలార్ విద్యుత్తు ను వాడాలని సోలార్ పథకాన్ని ఉపయోగించి సబ్సిడీ పొందాలన్నారు. ఆరోగ్య రంగంలో స్థానిక వసతులను కల్పిస్తూ , సాంప్రదాయ ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాల లో డిమాండ్ అధికంగా ఉండడం వల్ల నూతనంగా ఎయిమ్స్ ఆయుర్వేదం ప్రారంభిస్తుందన్నారు. వీటితోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ రంగంలో మార్పులను వివరించారు. డిఫెన్స్ మరియు, సైనిక అవసరాల కోసం బడ్జెట్లో పెద్దపీట వేసిందన్నారు, పట్టణ ప్రాంతాలలో అభివృద్ధి కోసం మెట్రో కారిడార్లను, హై స్పీడ్ రైలను, నూతన రోడ్లను, వంతెనల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రానున్న రోజులలో సెంట్రల్ యూనివర్సిటీస్ లలో విద్యాభ్యాసం కోసం పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఉమాదేవి ప్రసంగిస్తూ బడ్జెట్ అనేది మనిషి జీవితంలో ముఖ్యమైన అంశమని కుటుంబంలో ఖర్చులకు ఏ విధంగా పద్దు రాసుకుంటాము అలాగే దేశాన్ని అభివృద్ధి పరచడంలో కూడా బడ్జెట్ అనేది అలాంటిది అని తెలియజేశారు. స్వదేశీ జాగరణ మంచ్ నారాయణ గుప్తా గారు మాట్లాడుతూ విద్యార్థులు స్వదేశీ వస్తువులని వినియోగించాలని, మనదేశంలోని అంకుర సంస్థలను స్థాపించి ప్రజలందరికీ వస్తువులని అందుబాటులోకి తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వచ్చిన సందేహాలను ప్రొఫెసర్ కృష్ణారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి స్వదేశీ జాగరణ మంచ్ కో- కన్వీనర్ విజయ్ కుమార్, సంపర్క్ ప్రముఖ్ మధుసూదన్ యాదవ్, రామకృష్ణ, సిద్దిపేట్ ఇంచార్జ్ రాజు మరియు ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి విజయలక్ష్మి, , సెమినార్ కోఆర్డినేటర్ బి రమ్య, ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ ఆరతి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శరత్ దీపిక, టాస్క్ ఇంచార్జ్ ప్రీతి, ఐ కే ఎస్ డైరెక్టర్ ఇఫ్జి ఫాతిమా,పద్మారాణి, స్వరూప అధ్యాపక బృందం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 27, (సిరి న్యూస్ ):** శుక్రవారం పి యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి 10వ తరగతి వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి విజయ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న విద్య, మీరు పొందిన అనుభవం మీ భవిష్యత్తుకు మంచి మార్గదర్శకాలు. మీరు మీ కలలను సాకారం చేసుకోవడానికి, మీరు ఎన్నో విజయాలు సాధించడానికి మీ పాఠశాల మీకు అండగా ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులైన మీరు పాఠశాలకు తెచ్చిన ప్రగతి, మీరు చూపిన క్రమశిక్షణ, మీరు సాధించిన విజయాలు మా అందరికి గుర్తుండిపోతాయి. మన పాఠశాలకు అందించిన గౌరవం, మీరు చూపిన ప్రతిభ మనందరికీ అర్థమైంది...ఇట్టి వీడ్కోలు సమావేశం అనంతరం మీడియా సమావేశంలో విద్యాధికారి మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో 10వ తరగతి 11,247 విద్యార్థులు కాగా అందులో బాలురు లు 5575 మంది బాలికలు 5670 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని జిల్లా విద్యాధికారిని విజయ అన్నారు. జిల్లాలో227 పాఠశాలలు ఉన్నాయని 68 పరిషత్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు పదో తరగతిలో 100% ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించడం కూడా జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉపసర్పంచ్ శ్రవణ్, విద్య కమిటీ చైర్మన్ మాధురి, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,జిల్లా యువజన, క్రీడా అధికారి రమేష్, సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ' అరైవ్-అలైవ్' కార్యక్రమం



**గజ్వేల్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్)** కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి అన్నారు. శుక్రవారం రోడ్డు నిబంధనలపై బిఎంఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్-అలైవ్ రెండవ విడత అవగాహన కార్య క్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు రోడ్డు నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గౌరవించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబందించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్టేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు. అలాగే బ్రేకులు, లైట్లు, టైర్లను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గజ్వేల్ ఎస్ఐ ప్రేమ్ దీప్. ట్రాఫిక్ సిబ్బంది. గజ్వేల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని వ్యక్తి మృతి



**పాపన్నపేట్ ఫిబ్రవరి 27, (సిరి న్యూస్):** ఆటో డికోని వ్యక్తి మృతి చెందగా కుటుంబీకులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోపరిధిలోని రామతీర్థం గ్రామం లో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు,పోలీసులు, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు (58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందుల లో పాల్గొని మండల కేంద్రమైన పాపన్న పేట కు ఓ ద్విచక్ర వాహనం పై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలు కు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్న పేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటివద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# ఇంద్రేశం ప్రభుత్వ పాఠశాలలో జేసీఐ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ




**పటాన్ చెరు, ఫిబ్రవరి 27, (సిరి న్యూస్):** మండల పరిధిలోని ఇంద్రేశం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జె సి ఐ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద వివిధ కార్యక్రమాలు చేపట్టారు. జెసిఐ సికింద్రాబాద్ వాకర్ టౌన్ ఆధ్వర్యంలో, జెసిఐ ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అధికారిక పర్యటన సందర్భంగా ఈ కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా త్రాగునీరు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అందు బాటులో ఉండే విధంగా పాఠశాలలో వాటర్ ప్లాంట్ కు సహకరించడ మే కాకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ బాటిల్ వాడడం వలన కలిగే నష్టాలను వివరించి, విద్యార్థులందరి కి స్టీల్ వాటర్ బాటిల్స్ లో నీరు తాగడం వలన కలిగే ఉపయోగాలను వివరించి, స్టీల్ బాటిల్స్ పంపిణీ చేశారు. అలాగే పాఠశాల అవసరం మేరకు ఫ్యాన్లు, తలుపులు అందించారు. సేల్యూట్ ది సైలెంట్ స్టార్స్ అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులను అందరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సురేష్‌గొంప మాట్లాడుతూ విద్యార్థులందరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, మంచి ఆరోగ్యమే మంచి స్థాయిలో ఉండేలా మనకు సహకరిస్తుందని తెలియ చేసారు. ఇతర సేవా కార్యక్రమాలను అభినందించారు. జోన్ అధ్యక్షుడు గౌతమ్ జైన్ గౌరవ అతిథిగా హాజరై జెసిఐ సికింద్రాబాద్ వాకర్ టౌన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ కోసం సహకరించడ మే కాకుండా గత సంవత్సర కాలంగా వాలంటీర్ కొరకు వేతనం అందిస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పాటును అందిస్తున్నారని ఫ్లోర్ మౌంట్ ఫ్యాన్స్, రెండు కొత్త డోర్స్ డొనేట్ చేసేందుకు జేసీఐ ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులను సత్కారించినందు కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ సికింద్రాబాద్ వాకర్ టౌన్ ప్రెసిడెంట్ జేసీ క్రాంతి గంగ పురి, జోన్ ఆఫీసర్, స్పాన్సరర్ జేసీ సుమతి కట్టొజు, జేసీఐ ఆఫీసర్స్ విజిట్ - జోన్ ఆఫీసర్ జేసీ జయంత్ శెట్టి, ప్రాజెక్ట్ చైర్మన్ జేసీ భాషా షైక్ ఇతర జేసీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మార్చి 13న పటాన్చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు..



**పటాన్ చెరు, ఫిబ్రవరి 27, (సిరి న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13 వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పట్టణం లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మత పెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధి లోని ముస్లిం సోదర సోదరీ మణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతో పాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటు పడు తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా కరణం సందీప్.



**సదాశివపేట. ఫిబ్రవరి 27. (సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా సదాశివపేట మండలం తంగేడుపల్లి గ్రామానికి చెందిన కరణం సందీప్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్. అనంతరం కరణం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇట్టి పదవిని అప్పజెసిన ముందుగా రాష్ట్ర ప్రభుత్వనికి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టిజి ఐ ఐ సి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండీ ప్రజలకు సేవాలందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కంకోల్ టోల్ ప్లాజా వద్ద రూ.3.5 లక్షల గంజా స్వాధీనం

- గోవా నుండి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టివేత
- 86 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా స్వాధీనం
- ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ప్రత్యేక దాడిలో నిందితుడు అరెస్ట్




**మునిపల్లి, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో రూ.3.5 లక్షల విలువైన హైడ్రోపోనిక్ గంజాను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఈ రకమైన మత్తు పదార్థం పట్టుబడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.విశ్వసనీయ సమాచారం ఆధారంగా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు మెదక్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. మెదక్ డీసీ జె. హరి కిషన్ పర్యవేక్షణలో, ఏసీ జి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ రావు నేతృత్వంలో అధికారులు తనిఖీలు చేపట్టారు.తెల్లవారు జాము గోవా నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఆపి తనిఖీ చేయగా, కేరళ రాష్ట్రానికి చెందిన బ్రెయిన్ బాబు (30) వద్ద 86 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా లభ్యమైంది.నిందితుడు ఈవెంట్ ఆర్గనైజర్‌గా పనిచేస్తూ పార్టీల కోసం ఈ మత్తు పదార్థాన్ని తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.మట్టి ఉపయోగించకుండా నీరు, పోషకాల సహాయంతో ప్రత్యేక పద్ధతిలో పండించే హైడ్రోపోనిక్ గంజాలో మత్తు ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసిన గంజా విలువ సుమారు రూ.3.5 లక్షలు ఉంటుందని వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో సీఐ బి. గాంధీ నాయక్, ఎస్ఐ బి. యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. అలీమ్, కానిస్టేబుళ్లు అమ్మతుల్ కరీమ్, రామారావు నాయక్, ఎం. గోపాల్, వివేక్, ముజమ్మిల్, వి. కావ్య శ్రీ పాల్గొన్నారు.నిందితుడిపై NDPS చట్టం-1985 కింద కేసు నమోదు చేసి, డ్రగ్స్ రవాణాకు సంబంధించిన ఇతర వ్యక్తులపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం



**ఝరాసంఘం, ఫిబ్రవరి 27 {సిరి న్యూస్}** ఝరాసంఘం మండలకేంద్రంలో గల sc బాలుర వసతి గృహానికి దగ్గర్లో చెత్తను డంపింగ్ చేయడం అనేది హాస్టల్ లో చదువుకునే పిల్లల ఆరోగ్యంతో ఆడుకోవడమే .చదువుకోవాలని ఆశ ఉండి స్తొమత సరిపోక ప్రభుత్వ వసతి గృహల్లో ఉండి చదుకునే పేద విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు చెత్తను కాల్చినప్పుడు ఆ పొగనుండి వెలువడే కార్బనాలు, దుర్వాసన వలన విద్యార్థులకు శ్వాస కొస సంబంధించిన రోగాల బారిన పడే అవకాశం ఉంది.విధులలో సేకరించిన చెత్త వలన హాస్టల్ దగ్గర్లో పదుల సంఖ్యలో పందులు తిరుగుతుంటాయి .రాష్ట్రం మొత్తంలో ఎన్నో సంఘటనలు జరుగుతూనే ఉన్నాయ్ కానీ అధికారులకు మొద్దు నిద్ర వీడేదెప్పుడో.వర్షాకాలం లో దోమలవలన కూడా వచ్చే రోగాలు కూడా అధికమే కాబట్టి ఇకనైనా ఆ చెత్త సేకరించి వేరే ప్రదేశంలో డంప్ చేయాలనీ పంచాయతీ అధికారులకు విద్యార్థులు కోరుకుంటున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.